క్లుప్తంగా

తాగునీటికి ఇబ్బందులు కలుగకుండా చూడాలి



ఎస్సీకాలనీలో పరిశీలిస్తున్న డీపీవో ఆశలత

సుల్తానాబాద్‌రూరల్‌: గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు కలుగకుండా చూడాలని జిల్లా పంచాయతీ అధికారిణి ఆశలత అధికారులకు సూచించారు. దుబ్బపల్లి గ్రామాన్ని మంగళవారం డీపీవో సందర్శించారు. ఎస్సీకాలనీలో తాగునీటి సమస్యలపై పరిశీలించారు. పోలింగ్‌ బూత్‌లు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, శ్మాశనవాటిక, సెగ్రిగేషన్‌ షెడ్లను పరిశీలించారు. ఎంపీవో అనిల్‌రెడ్డి, కార్యదర్శి సోనియా తదితరులున్నారు.

నీటి తొట్టిలను ఏర్పాటు చేసిన ఆర్‌ఎంసీ



శ్రీభక్తాంజనేయస్వామి దేవాలయంలో నీటి తొట్టె

రామగుండం: ప్రస్తుతం గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్న తరుణంలో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో తాగునీటి కోసం మూగజీవాలు పరితపిస్తున్నాయి. మూగజీవాలు సంచరించే ప్రాంతాలు, పశువులు సేదతీరే ప్రాంతాల్లో వాటి దాహార్తి తీర్చేందుకు రామగుండం మున్సిపల్‌ కార్పొరేషన్‌ ఆధ్వర్యంలో నీటి తొట్టీలను ఏర్పాటు చేశారు. కార్పొరేషన్‌ పరిధిలో సుమారు 60నీటి తొట్టీలను ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

అపూర్వ సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్‌ యైటింక్లయిన్‌కాలనీలోని కాకతీయ హైస్కూల్‌లో చదువుకున్న 2002–2003 బ్యాచ్‌కి చెందిన 10వతరగతి పూర్వ విద్యార్థులు మంగళవారం స్థానిక కమ్యూనిటీ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్‌ యాదగిరితోపాటు వారికి చదువు చెప్పిన చిన్ననాటి గురువులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు రత్నాకర్‌, నర్సింహారెడ్డి, వెంకట్‌రెడ్డి, సమ్మయ్య, అశోక్‌, తిరుపతి, రాములు, సంతోష్‌రెడ్డి, లక్ష్మీ, పూర్వ విద్యార్థులు రవికుమార్‌, సురేష్‌, వెంకటస్వామి, రాధిక, రజిత, యాదలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి



కన్నూరి లక్ష్మణ్‌రావు

రామగుండం: ప్రస్తుత వేసవిలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్న క్రమంలో రాబోయే విద్యాసంవత్సరంలో ప్రవేశాలే టార్గెట్‌గా పెడుతూ ప్రైవేటు పాఠశాల యాజమాన్యాల వైఖరితో ప్రైవేటు ఉపాధ్యాయులు సెలవులను కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపలేకపోతున్నారని ప్రైవేటు టీచర్స్‌ వెల్ఫేర్‌ అసోసియేషన్‌ జిల్లా వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ కన్నూరి లక్ష్మణ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మాట్లాడుతూ.. యాజమాన్యాలపై విద్యాశాఖ చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్‌ చేశారు.

ఫొటోగ్రాఫర్‌కు చేయూత



చెక్కు అందిస్తున్న అసోసియేషన్‌ సభ్యులు

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీకి చెందిన తొర్రికొండ నరేష్‌ అనే ఫొటోగ్రాఫర్‌ కొంతకాలంగా అనారోగ్యంతోపాటు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతుండగా.. మంగళవారం తోటి ఫొటోగ్రాఫర్లు ఆర్థిక సాయం చేశారు. కాలనీ ఫొటోగ్రాఫర్స్‌ అసోసియేషన్‌ సభ్యులు జిల్లా, రాష్ట్ర ఫొటో అండ్‌ వీడియోగ్రాఫర్స్‌ అసోసియేషన్‌ వారికి తెలపగా.. స్పందించి తెలంగాణ రాష్ట్ర ఫొటో అండ్‌ వీడియోగ్రాఫర్స్‌ అసోసియేషన్‌ సంక్షేమ సంఘం ద్వారా ఇచ్చిన రూ.10వేల చెక్కును పెద్దపల్లి జిల్లా ఫొటో అండ్‌ వీడియోగ్రాఫర్‌ వెల్ఫేర్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు రెడ్డి భాస్కర్‌ నరేష్‌కు అందజేశారు.

నాబార్డు నిధులతో సంఘాల అభివృద్ధి

- నాబార్డ్‌ రిటైర్డ్‌ చీఫ్‌ జనరల్‌ మేనేజర్‌ రవీంద్ర



సుల్తానాబాద్‌ ప్రాథమిక సహకార సంఘాన్ని పరిశీలిస్తున్న నాబార్డ్‌ రిటైర్డ్‌ చీఫ్‌ జనరల్‌ మేనేజర్‌ రవీంద్ర

ఎలిగేడు: నాబార్డు నిధులను సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలో ముందుకు సాగడం శుభపరిణామమని నాబార్డ్‌ రిటైర్డ్‌ చీఫ్‌ జనరల్‌ మేనేజర్‌ రవీంద్ర అన్నారు. సుల్తానాబాద్‌ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని మంగళవారం రవీంద్ర బృందం సందర్శించి పరిశీలించింది. రవీంద్ర మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు సద్వినియోగం చేసుకోవడంతోపాటు రైతులకు రుణాలివ్వడం, వ్యాపారాల కోసం స్వల్ప కాలిక, దీర్ఘకాలిక రుణాలు ఇవ్వడమే కాకుండా రికవరీ చేయడంలో పాలకవర్గం, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంగా నిలవడం శుభపరిణామమని కొనియాడారు. నాబార్డు సీడీఎఫ్‌ నిధుల వినియోగంపై అధ్యయనానికి సుల్తానాబాద్‌ వచ్చినట్లు తెలిపారు. నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని వివరించారు. సంఘం అధ్యక్షుడు శ్రీగిరి శ్రీనివాస్‌ చొరవతో సొసైటీ ముందుకెళ్తుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో పీడీసీ రిసోర్స్‌పర్సన్‌ సత్యనారాయణ, బ్యాంకు సూపర్‌వైజర్‌ కె.సాగర్‌రెడ్డి, సంఘ కార్యదర్శి బూరుగు సంతోష్‌, సిబ్బంది ప్రవీణ్‌, శ్యాం, కుమార్‌, సంధ్య, సరిత, జయంతి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాల బలోపేతమే లక్ష్యంగా ఐఎన్‌టీయూసీ

- సెక్రటరీ జనరల్‌ జనక్‌ప్రసాద్‌



సమావేశంలో మాట్లాడుతున్న జనక్‌ప్రసాద్‌

గోదావరిఖని: కార్మిక చట్టాల బలోపేతమే లక్ష్యంగా ఐఎన్‌టీయూసీ ముందుకు సాగుతుందని ఆ యూనియన్‌ సెక్రటరీ జనరల్‌ జనక్‌ప్రసాద్‌ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్‌ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్‌ కోడ్లు చేశారని, వాటి ఉపసంహరణే ధ్యేయంగా పని చేస్తామన్నారు. మండిపోతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ఓసీపీల్లో కార్మికుల పని వేళలు మార్చాలని కోరగా.. సానుకూలంగా స్పందించి మొదటి షిఫ్టు 7 నుంచి 1 వరకు, రెండో షిఫ్టు సాయంత్రం 4 నుంచి రాత్రి 11 గంటల వరకు యథావిధిగా పని చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తామని అన్నారు. ఇప్పటికే ఇచ్చిన హామీల్లో 35 నుంచి 40 ఏళ్లకు వయోపరిమితి పెంపు, సూపర్‌ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం, త్వరలోనే కాంట్రాక్టు కార్మికులకు హైపవర్‌ వేతనాలు అమలయ్యేలా చూస్తామన్నారు. కార్మికుల సొంతింటి కల నెరవేర్చుతామని అన్నారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్‌ ఎన్నికల్లో కాంగ్రెస్‌ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో నాయకులు సదానందం, నర్సింహారెడ్డి, ధర్మపురి, వడ్డేపల్లి దాస్‌, వికాస్‌ కుమార్‌, కొత్త సత్యనారాయణరెడ్డి, కుమారస్వామి, జనగామ రాజేశం తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో జోరుగా ప్రచారాలు

ధర్మారం: పార్లమెంటు పోలింగ్‌ రోజు దగ్గర పడుతుండటంతో మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్‌, బీజేపీ, బీఆర్‌ఎస్‌ నాయకులు తమ పార్టీ అభ్యర్థులను గెలిపిచాలని కోరుతూ ప్రచారాలను ఉధృతం చేశారు. మంగళవారం గోపాల్‌రావుపేట, మల్లాపూర్‌, నందిమేడారం, బొమ్మారెడ్డిపల్లి, దొంగతుర్తి గ్రామాలతోపాటు ధర్మారంలోని వారసంతలో మూడు పార్టీల నాయకులు ప్రచారాలను నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఓట్లు వేయాలని వేడుకున్నారు. ఉపాధిహామీ పథకం పని ప్రదేశాల వద్ద కూలీలను మచ్చిక చేసుకునే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



పార్టీలో చేరినవారితో మంత్రి శ్రీధర్‌బాబు

మంథని: మంథని నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్‌, ఇతర పార్టీలకు చెందిన పలువురు మంగళవారం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్‌ పార్టీలో చేరారు. మంత్రి వారికి కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. జిల్లా గ్రంథాలయ మాజీ డైరెక్టర్‌ గుడిసె గట్టయ్య, శ్రీనివాస్‌, పెయ్యల తిరుపతితో పాటు పలువురు చేరారు. మంథని మున్సిపల్‌ పరిధిలోని పూసల సంఘానికి చెందిన సుమారు 50 మంది బీఆర్‌ఎస్‌ నుంచి కాంగ్రెస్‌ చేరారు. నాయీబ్రాహ్మణులు సుమారు 10 మంది కాంగ్రెస్‌లో చేరారు. బహుజన సమాజ్‌ పార్టీకి చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరగా.. వారికి మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అపోహలు వీడండి.. నేత్రదానం చేయండి



ప్రశంసాపత్రం అందిస్తున్న ఫౌండేషన్‌ సభ్యులు

ఫెర్టిలైజర్‌సిటీ: అపోహలు వీడి.. మరణానంతరం నేత్రదానం చేయడానికి అందరూ ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్‌ ప్రతినిధులు పిలుపునిచ్చారు. రామగుండం కార్పొరేషన్‌ 39వ డివిజన్‌ శాంతినగర్‌కు చెందిన మాటేటి లింగయ్య అనే సింగరేణి రిటైర్డ్‌ కార్మికుడు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా.. కుటుంబ సభ్యులు లింగయ్య నేత్రాలను దానం చేసి మరో ఇద్దరికి కంటి చూపును ప్రసాదించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నేత్ర దాత నివాసంలో సదాశయ ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో మంగళవారం సంస్మరణ సభ నిర్వహించారు. నేత్ర దాత కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్‌ జాతీయ కార్యదర్శి లింగమూర్తి, ముఖ్య సలహాదారు నూక రమేష్‌, రాష్ట్ర కార్యదర్శి కే.ఎస్‌.వాసు, జిల్లా అధ్యక్షుడు ఆరేపల్లి రాజమౌళి అభినందించారు. అభినందన పత్రాన్ని అందజేశారు.

ఆటో కార్మికులను నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదు



మాట్లాడుతున్న రవికుమార్‌

ఫెర్టిలైజర్‌సిటీ: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా ఆటో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని రాష్ట్ర టీఏడీయూ అధ్యక్షుడు గుడిమల రవికుమార్‌ ఆరోపించారు. రామగుండం కార్పొరేషన్‌ 39వ డివిజన్‌ మాతంగికాలనీలోని ఓ ప్రైవేట్‌ ఫంక్షన్‌ హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన ఆటో కార్మికుల హక్కుల సాధన రాష్ట్ర మహాసభలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి ఆటో కార్మికులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఆటో కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వాన్ని, ప్రతిపక్షాలను ఉపేక్షించేది లేదని అన్నారు. రాష్ట్ర నాయకులు బోడాసు నర్సింహులు, జేరుపోతుల కుమార్‌, నల్లమస సాయి, దార మధు, వేల్పుల నరేష్‌, జీడి శ్రీనివాస్‌, మాతంగి శివరాజ్‌, కాంపెల్లి శ్రీనివాస్‌, కాశిపేట రాజయ్య, కట్ట రామ్‌కుమార్‌, పొట్ట మధుకర్‌, రవి, విక్రమ్‌ పాల్గొన్నారు.

గుండెపోటుతో మాజీ సర్పంచ్‌ మృతి



అంజయ్య(ఫైల్‌)

సుల్తానాబాద్‌రూరల్‌: చిన్నకల్వల మాజీ సర్పంచ్‌ గుర్రం అంజయ్యగౌడ్‌ సోమవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందాడు. కుటుంబ సభ్యులు, స్థానికుల వివరాల ప్రకారం.. అంజయ్యగౌడ్‌ కిడ్నీలో రాళ్లుండడంతో కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్‌ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో బైపాస్‌ రోడ్డు వరకు రాగా.. చాతిలో నొప్పి రావడంతో వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లే లోపు మృతిచెందాడు. మృతుడికి భార్య అరుణతోపాటు కొడుకు ప్రశాంత్‌ ఉండగా.. కొడుకు పెళ్లయి 13 రోజులవుతోంది.

విద్యార్థులను అభినందించిన అడిషనల్‌ కలెక్టర్‌



విద్యార్థులతో అడిషనల్‌ కలెక్టర్‌ శ్యాంప్రసాద్‌లాల్‌

పాలకుర్తి: జీడీనగర్‌ పంచాయతీ పరిధిలోని యూనివర్సల్‌ ఇంగ్లిష్‌ మీడియం పాఠశాల విద్యార్థులను మంగళవారం జిల్లా అడిషనల్‌ కలెక్టర్‌ శ్యాంప్రసాద్‌ లాల్‌ అభినందించారు. ఇటీవల విడుదలైన పదోతరగతి పరీక్ష ఫలితాల్లో పాఠశాలకు చెందిన 16 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. అడిషనల్‌ కలెక్టర్‌తోపాటు జిల్లా విద్యాధికారి మాధవి వారి ఛాంబర్‌లో విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్‌ ఇస్మాయిల్‌, హెచ్‌ఎం అఫ్జల్‌ పాల్గొన్నారు.

కారు, ఆటో ఢీకొని నలుగురికి గాయాలు

జ్యోతినగర్‌: ఎన్టీపీసీ సుభాష్‌నగర్‌ వద్ద మంగళవారం రాత్రి రాజీవ్‌ రహదారిపై ఆటో, కారు ఢీకొన్న ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. రామగుండం నుంచి ఆటోలో ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌ వైపు వస్తుండగా అదే మార్గంలో వెనకాల వచ్చిన కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటోలోని ముగ్గురు మహిళలతో పాటు ఓ పాపకు గాయాలయ్యాయి. వారిని గోదావరిఖని ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు. ఎస్సై ఉదయ్‌కిరణ్‌ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్లు

- పెద్దపల్లి బీఆర్‌ఎస్‌ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌



నల్ల బ్యాడ్జీ ధరించి నిరసన తెలుపుతున్న కొప్పుల ఈశ్వర్‌

గోదావరిఖని: కాంగ్రెస్‌ అనాలోచిత నిర్ణయాలతో ఆటోడ్రైవర్ల జీవితాలు రోడ్డున పడ్డాయని పెద్దపల్లి బీఆర్‌ఎస్‌ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ విమర్శించారు. స్థానిక బస్టాండ్‌ ఆవరణలో ఆటోడ్రైవర్లు మంగళవారం చేపట్టిన నిరసన దీక్షకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో కలిసి హాజరై మద్దతు ప్రకటించారు. ఈశ్వర్‌ మాట్లాడుతూ, అన్ని వర్గాల సంక్షేమం దృష్టిలో పెట్టుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు తీసుకోవడం శోచనీయమన్నారు. సింగరేణి కార్మికుల పిల్లలకు వారసత్వ ఉద్యోగాలు ఇప్పించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని ఈశ్వర్‌ అన్నారు. జీడీకే–2ఏ గనిపై మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకుడు మిరియాల రాజిరెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్‌/రామగిరి(మంథని): హామీలు నెరవేర్చకుండా అధికారంలోకి వచ్చిన కాంగ్రెసోళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని బీఆర్‌ఎస్‌ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ అన్నారు. కమాన్‌పూర్‌ అంబేడ్కర్‌ చౌరస్తా, సెంటినరీకాలనీలో నిర్వహించిన కార్నర్‌ మీటింగ్‌లలో ఆయన మాట్లాడారు. జెడ్పీ చైర్మన్‌ పుట్ట మధు, ఎంపీపీ రాసకొండ లక్ష్మి, వైస్‌ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్‌, మాజీ సర్పంచులు నీలం సరిత, తాటికొండ శంకర్‌, కొండ వెంకటేశ్‌ పాల్గొన్నారు.

కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించండి



కాల్వశ్రీరాంపూర్‌లో కూలీలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

కాల్వశ్రీరాంపూర్‌: కాంగ్రెస్‌ మాయమాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కాల్వశ్రీరాంపూర్‌, మల్యాల, పెగడపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. పార్లమెంట్‌ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ పెద్దపల్లి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరారు. ఎంపీపీ నూనేటి సంపత్‌, మండల అధ్యక్షుడు రాజకొమురయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామగిరి: కష్టాలు తెలిసిన వ్యక్తి.. మనందరికి అందుబాటులో ఉండే కొప్పుల ఈశ్వర్‌ను ఎంపీగా గెలిపించాలని మండల అధ్యక్షుడు శంకేశీ రవీందర్‌, మాజీ మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ పూదరి సత్యనారాయణగౌడ్‌ కోరారు. కల్వచర్ల గ్రామంలో బీఆర్‌ఎస్‌ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జాపతి శేఖర్‌, మ్యాదరబొయిన కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి: కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్‌ రఘువీర్‌సింగ్‌ కోరారు. వెంకట్రావుపల్లె, వడ్కాపూర్‌ గ్రామాల్లో ఉపాధిహామీ పనుల వద్దకు వెళ్లి కూలీలతో మాట్లాడారు. వైస్‌ ఎంపీపీ మొగురం రమేశ్‌, ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశ్‌, మార్కెట్‌ కమిటీ మాజీ చైర్మన్‌ కంది చుక్కారెడ్డి తదితరులున్నారు.

వంశీని భారీ మెజార్టీతో గెలిపించాలి



సుల్తానాబాద్‌రూరల్‌: మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్‌రూరల్‌: పార్లమెంట్‌ ఎన్నికల్లో కాంగ్రెస్‌ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే విజయరమణారావు కోరారు. సుద్దాల, రేగడిమద్దికుంట, రాముని పల్లి గ్రామాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. నాయకులు అన్నయ్యగౌడ్‌, ప్రకాశ్‌రావు, దామోదర్‌రావు, సతీష్‌, సత్యనారాయణ, విజయ్‌రావు, రవీందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులున్నారు.

రామగిరి: వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్‌ నాయకులు కోరారు. రత్నాపూర్‌, రామయ్యపల్లి, సెంటనరీకాలనీ, కల్వచర్లలో ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ ఆరెల్లి దేవక్క, తోట చంద్రయ్య, గంట వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓదెల: ఉప్పరపల్లె గ్రామంలో కాంగ్రెస్‌ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, గోపు నారాయణరెడ్డి, చిలుక హరికాంత్‌ పాల్గొన్నారు.

జ్యోతినగర్‌: భారతదేశంలో జరుగుతున్న పార్లమెంట్‌ ఎన్నికల్లో బీజేపీ ఫాసిస్టు పాలనను ఎన్నికల్లో ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ(ఎంఎల్‌) న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు చిలుక శంకర్‌ అన్నారు. ఎన్టీపీసీ రామగుండం పర్మనెంట్‌ టౌన్‌షిప్‌లోని కన్జర్వెన్సీ ఏరియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా చేపట్టిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దుర్గం రవీందర్‌, సత్యం, సుధాకర్‌, నర్సయ్య, రాయమల్లమ్మ, శంకరమ్మ, భాగ్యమ్మ పాల్గొన్నారు. ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు లేబర్‌ గేటు వద్ద కాంగ్రెస్‌ అనుబంధ ఐఎన్‌టీయూసీ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. జనరల్‌ సెక్రటరీ భూమళ్ళ చందర్‌ తదితరులున్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: 15, 16, 17, 18, 19 డివిజన్‌ ఏరియాల్లో కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్‌ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్‌ వైస్‌ ప్రెసిడెంట్‌ మారెల్లి రాజిరెడ్డి నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

వంశీకృష్ణను గెలిపించాలని యూత్‌ కాంగ్రెస్‌ జిల్లా జనరల్‌ సెక్రటరీ సురేష్‌, వైస్‌ ప్రెసిడెంట్‌ లావణ్య ఎంపీపీ దేవక్కతో కలసి రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలోని ఉపాధిహామీ కూలీలను కోరారు. కొమురయ్య, చంద్రయ్య, శ్రీనివాస్‌, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్‌: వంశీని గెలిపించాలని మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్‌ కోరారు. ఇదులాపూర్‌, పెద్దరాతుపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గాజనవేన సదయ్య తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌: కాంగ్రెస్‌తోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ గాజుల లక్ష్మి అన్నారు. 8వ వార్డులోని మార్కండేయకాలనీ, అశోక్‌నగర్‌లో వంశీకృష్ణకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

మంథని: కేంద్రంలో కాంగ్రెస్‌ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉపాధిహామీ కూలీలకు వేతనం రూ.400 అవుతుందని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు శ్రీనుబాబు అన్నారు. పార్లమెంట్‌ ఎన్నికల ప్రచారంలో భాగంగా పుట్టపాక, నగరంపల్లి, చల్లపల్లి, మహబూబ్‌పల్లి, సిద్దపల్లి గ్రామాల్లోని ఉపాధి కూలీలను కలిసి ఓటు అభ్యర్థించారు.

'స్థానికేతరున్ని తరిమికొట్టాలి'



ధర్మారం: మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌

ధర్మారం: పెద్దపల్లి ఎంపీగా పోటీ చేస్తున్న స్థానికేతరుడైన కాంగ్రెస్‌ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను ప్రజలు తరిమికొట్టాలని బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌ అన్నారు. ధర్మారం మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం బీజేపీ ఆధ్వర్యంలో బైక్‌ ర్యాలీ నిర్వహించిన అనంతరం అంబేడ్కర్‌ చౌరస్తాలో మాట్లాడారు. రాష్ట్ర నాయకుడు కన్నం అంజయ్య, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మ రాంబాబు, రాష్ట్ర కౌన్సిల్‌ సభ్యుడు గాగిరెడ్డి మహిపాల్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామగిరి: సింగరేణి కార్మికులకు ఐటీ రీయింబర్స్‌మెంట్‌కు కృషి చేస్తామని బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌ అన్నారు. బీఎంఎస్‌ ఆర్జీ–3 డివిజన్‌ ఉపాధ్యక్షుడు ఆరుకాల ప్రసాద్‌గౌడ్‌ అధ్యక్షతన గేట్‌ మీటింగ్‌ నిర్వహించగా.. గోమాస పాల్గొని మాట్లాడారు. బీఎంఎస్‌ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, రామగుండం ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి, ముల్మూరి శ్రీనివాస్‌, నాయకులు పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్‌: పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంలో వివేక్‌ వెంకటస్వామి కుటుంబ పాలనకు ఈ ఎన్నికల్లో చెక్‌ పెడతామని బీజేపీ దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం అన్నారు. ప్రెస్‌ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాయకులు వడకాపురం ఆనంద్‌, బండ కరుణాకర్‌, కుక్క వంశీ, మల్యాల రవీందర్‌ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతినగర్‌: కార్పొరేషన్‌ ఐదో డివిజన్‌ 42వ పోలింగ్‌ బూత్‌ పరిధిలో భారతీయ జనతా పార్టీ ప్రతినిధులు ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. బూత్‌ కోఆర్డినేటర్‌ గాండ్ల ధర్మపురి, ఎన్టీపీసీ మండల అధ్యక్షుడు మిట్టపల్లి సతీష్‌కుమార్‌, రామస్వరూప, తిరుపతి, సత్యనారాయణ తదితరులున్నారు.

అల్లూరి సీతారామరాజుకు నివాళి



నివాళి అర్పిస్తున్న నాయకులు

రామగుండం: మతోన్మాద ఫాసిస్టు పాలనకు చరమగీతం పాడాలని, రాబోయే పార్లమెంట్‌ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ(ఎంఎల్‌) న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు బొంతు ఆనంద్‌ కోరారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి పురస్కరించుకొని పెద్దంపేటలోని అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి మాట్లాడారు. పీవైఎల్‌ రాష్ట్ర నాయకుడు ఆరుముళ్ళ తిరుపతి, ప్రతినిధులు కొల్లూరి మల్లేష్‌, పైడిపల్లి రమేశ్‌, తిరుపతి, రమేశ్‌, కోడిపుంజుల చంద్రయ్య, పోచయ్య, రాంచందర్‌, వెంకటేశ్‌, బొడ్డుపల్లి రామస్వామి తదితరులున్నారు.

'కాంగ్రెస్‌ను నిలదీయండి'

ముత్తారం(మంథని): ఆరుగ్యారంటీపై కాంగ్రెస్‌ను నిలదీయాలని జెడ్పీ చైర్మన్‌ పుట్ట మధు కోరారు. మైదంబండలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్‌, వైస్‌ ఎంపీపీ రవీందర్‌రావు, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.